


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 633 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర మంగళవారం 06 జనవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం

# వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు: మంత్రి నారా లోకేశ్

వైస్ ఛాన్సలర్లు (వీసీలు) కేవలం పరిపాలన అధిపతులుగా మిగిలిపోకూడదని, విద్యారంగాన్ని నడిపించే నాయకులుగా, సంస్కరణల రాయబారులుగా పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. జ్ఞాన ఆధారిత సమాజాన్ని నిర్మించడంలో విశ్వవిద్యాలయాల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమీక్ష సమావేశంలో లోకేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన పాదయాత్రలో ఎంతో మంది యువతను కలిశానని, సర్టిఫికెట్లు చేతిలో ఉన్నా ఉద్యోగాలు లేక గందరగోళంలో ఉన్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే సవాళ్లతో కూడిన విద్యాశాఖను తీసుకున్నానని తెలిపారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యలో ప్రధానంగా ఐదు అంశాలపై దృష్టి సారించాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకురావాలని, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్‌లు పెంచి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని సూచించారు.

‘డిగ్రీలు పూర్తిచేసినా ఉద్యోగం రాక మన విద్యార్థులు అమీర్‌పేటలో శిక్షణ పొందితే కానీ ఉద్యోగం సాధించలేకపోతున్నారు. ఇది విద్యార్థుల వైఫల్యం కాదు, మన సంస్థల వైఫల్యం’ అని మంత్రి లోకేశ్ అన్నారు. పరిశోధనలు కేవలం ప్రచురణలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రతి వారం విద్యార్థులతో నేరుగా మాట్లాడేందుకు ‘ఓపెన్ హౌస్’ నిర్వహించాలని వీసీలను కోరారు. అందరి కృషితో రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయి సంస్థలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు.



**ఉన్నత విద్యలో 5 సవాళ్లు**

ప్రస్తుతం ఉన్నత విద్యారంగం ఐదు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోందని మంత్రి లోకేశ్ విశ్లేషించారు.

1. బోధన–అవసరాల మధ్య అంతరం: పరిశ్రమల అవసరాలకు, మనం బోధిస్తున్న పాఠ్యాంశాలకు మధ్య తీవ్ర వ్యత్యాసం ఉంది. దీనివల్ల మన డిగ్రీలకు అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గుతోంది. ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ సైతం ఎప్పటికప్పుడు తమ పాఠ్యాంశాలను పూర్తిగా మారుస్తోందని, మనం కూడా కాలానుగుణంగా సిలబస్‌ను నవీకరించాలని సూచించారు.
2. ఉద్యోగావకాశాలు లేని డిగ్రీలు: ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ వ్యవస్థలు సరిగా లేకపోవడంతో మన డిగ్రీలకు విశ్వసనీయత కొరవడుతోంది. మన వర్సిటీల నుంచి పట్టభద్రులైన విద్యార్థులు ఉద్యోగాలు సాధించలేకపోతుండగా, అమీర్‌పేటలో నాలుగు నెలల శిక్షణతో ఉద్యోగాలు పొందుతున్నారని, ఇది విద్యార్థుల వైఫల్యం కాదని, మన విద్యాసంస్థల వైఫల్యమని స్పష్టం చేశారు.
3. ప్రయోజనం లేని పరిశోధనలు: పరిశోధనలు కేవలం ప్రచురణలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలుగా మారాలి. నీటికొరత, వాతావరణ మార్పులు వంటి సమస్యలకు వర్సిటీలు పరిష్కారాలు చూపాలి.
4. పరిపాలనా భారం: అధ్యాపకులు, వీసీలు బోధన కంటే పరిపాలనపైనే ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారు. ఈ పాత పద్ధతులు వీడి, అకడమిక్ ప్రమాణాలపై దృష్టి సారించాలి.
5. విద్యార్థుల అనుభవంలో లోపాలు: విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, మానసిక మద్దతు కొరవడుతోంది. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

**భవిష్యత్ కార్యాచరణ ఇదే**

ఈ సవాళ్లను అధిగమించేందుకు పాత పద్ధతులను విడనాడి, విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. రాబోయే పదేళ్లలో రానున్న ఉద్యోగాల్లో 80 శాతం ఇప్పటికి తెలియని రంగాల్లోనే ఉంటాయని, అందుకు తగ్గట్టుగా యువతను సిద్ధం చేయాలన్నారు. పరిశ్రమలతో అనుసంధానం పెంచి, ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లను తప్పనిసరి చేయాలన్నారు. వర్సిటీలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను వినియోగించుకోవాలని, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇందుకు చక్కటి ఉదాహరణ అని తెలిపారు. ఈ సమావేశంలో హెచ్ఆర్‌డీ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ .మధుమూర్తి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ పాల్గొన్నారు

# జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం–నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి ఏకంగా 6,282 టీఎంసీల నీరు సముద్రంపాలైందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నదులన్నింటినీ అనుసంధానం చేయాల్సిందేనని, కృష్ణా–గోదావరి నదుల అనుసంధానం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీటిని తెలంగాణ వినియోగించుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని అన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి వ్యవస్థకు బాటలు వేశారని చంద్రబాబు కొనియాడారు. నాగార్జున సాగర్ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు



ఎన్టీఆర్ ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్‌బీసీ కాలువలు నిర్మించారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశానని తెలిపారు. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని ఆదా చేసి, తెలంగాణకు 20 టీఎంసీల నీటిని కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశామని వివరించారు. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కూడా చేపట్టామని తెలిపారు.

# ఎంపీపీ ఎన్నికల్లో సైతం ప్రజాస్వామ్యం ఖూనీ:

**-కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం**

**-ఉదయగిరి, రాయదుర్గంలో ఎంపీపీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణ**

**-వైసీపీ ఎంపీటీసీలపై దాడులు, కిడ్నాప్‌లకు పాల్పడ్డారని విమర్శ**

**-పోలీసులు టీడీపీకి కీలుబొమ్మలుగా మారారంటూ ధ్వజం**

**-రాష్ట్రాన్ని అరాచక రాజ్యంగా మార్చారంటూ కూటమి ప్రభుత్వంపై ఫైర్**



వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్, కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాధారణ ఎంపీపీ ఎన్నికల్లో సైతం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఎన్నికలను బలప్రదర్శన వేదికగా మార్చారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఉదయగిరి, రాయదుర్గం నియోజకవర్గాల్లో జరిగిన ఎంపీపీ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలను ఉదాహరిస్తూ, కూటమి ప్రభుత్వ దురహంకారాన్ని, ప్రమాదకర స్వభావాన్ని ఈ పరిణామాలు బట్టబయలు చేస్తున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు మండలంలో ఎంపీపీ ఎన్నికలో ఓటు వేసేందుకు వెళుతున్న తమ పార్టీ ఎంపీటీసీలను నడిరోడ్డుపై అడ్డగించి, దాడులకు పాల్పడ్డారని జగన్ ఆరోపించారు. ‘ఈ దాడిలో ఒక మహిళా ఎంపీటీసీ తీవ్రంగా గాయపడ్డారు. ఒక సభ్యుడిని కిడ్నాప్ చేశారు. మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీటన్నింటి వెనుక ఉన్న ఏకైక ఉద్దేశం, వారు ఓటు వేయకుండా అడ్డుకోవడమే. భయాందోళనలు సృష్టించి, బలప్రయోగంతో వారి ఓటు హక్కును కాలరాయడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని పాతేయడానికి పథకం ప్రకారం ప్రయత్నించారు’ అని జగన్ వివరించారు. ఈ అప్రజాస్వామిక చర్యల సమయంలో పోలీసులు టీడీపీకి కీలుబొమ్మల్లా వ్యవహరిస్తూ, అధికార పార్టీకి మద్దతు పలికారని ఆయన విమర్శించారు. రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాల్ మండలంలో కూడా ఇదే తరహా పరిస్థితి చోటుచేసుకుందని జగన్ పేర్కొన్నారు. ‘అక్కడ కూడా మా వైసీపీ ఎంపీటీసీలను నిర్బంధించి దూరంగా ఉంచారు. ఇంత జరుగుతున్నా పోలీసులు, ఎన్నికల అధికారులు మూగ ప్రేక్షకుల్లా ఉండిపోయారు. వారి అండతోనే అక్కడ ఎంపీపీ ఎన్నికను బలవంతంగా పూర్తి చేశారు’ అని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను కిడ్నాప్ చేయడం, వారిపై దాడులు చేయడం, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేయడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వంలో సర్వసాధారణమైపోయాయని జగన్ విమర్శించారు. ‘దేశానికి ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పే చంద్రబాబునాయుడు, రాష్ట్రాన్ని అరాచక, ఆటవిక రాజ్యంగా మార్చినందుకు సమాధానం చెప్పాలి. ఒక చిన్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉందంటే, ఈ ప్రభుత్వం ఎంతగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందో, ఎంత ప్రజాస్వామ్య వ్యతిరేకంగా మారిందో స్పష్టమవుతోంది’ అని జగన్ వ్యాఖ్యానించారు.







**విశాఖ రిఫైనరీలో కీలక ముందడుగు..**

**ఆత్మనిర్భర్ భారత్‌లో మరో మైలురాయి:**

# 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి ధాన్యం డబ్బులు

## మంత్రి నాదెండ్ల మనోహర్

శ్రీకాకుళం
రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నామని, రైతు సంక్షమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సోమవారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ఆయన పలు ధాన్యం సేకరణ కేంద్రాలను, గోదాములు, రైస్ మిల్లులను తనిఖీ చేసి, రైతులతో ముఖాముఖి మాట్లాడారు.
మంత్రి తన పర్యటనలో భాగంగా తొలుత అరసవెల్లిలోని మండల స్థాయి పౌరసరఫరాల గోదామును తనిఖీ చేశారు. అక్కడ అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రజా పంపిణీ వ్యవస్త (పి డి ఎస్) ద్వారా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న చ్కర ప్యాట్లను స్వయంగా తూకం వేసి పరిశీలించారు. అనంతరం గార మండలం రామచంద్రాపురంలోని శ్రీనివాస రైస్ మిల్లును సందర్శించి మిల్లర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణపై రామచంద్రాపురం పరిసర గ్రామాల్లో రైతులతో ముచ్చటించగా, డబ్బులు కేవలం 4 గంటల్లోనే పడ్డాయని రైతులు చెప్పడంతో మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. మిల్లుల వద్ద తరుగు, తేమ పేరుతో వేధింపులు ఉన్నాయా అని ఆరా తీయగా, అలాంటి ఇబ్బందులేమీ లేవని రైతులు బదులిచ్చారు.
గత ప్రభుత్వ బకాయిలను మేమే తీర్చాము:
గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన సుమారు రూ. 1674 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పూర్తిగా చెల్లించి రైతులను ఆదుకుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే రూ. 1000 కోట్లు, రెండో నెలలో మిగిలిన రూ. 674 కోట్లు విడుదల చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ పూర్తయిందని తెలిపారు. దీని ద్వారా సుమారు 6 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 9,300 కోట్లను కేవలం 24 గంటల్లోనే జమ చేశామని వివరించారు. ఇక శ్రీకాకుళం జిల్లా విషయానికొస్తే.. 6.50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యనికి గానూ ఇప్పటివరకు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ. 1200 కోట్లను రైతుల ఖాతాలకు చేరవేశామన్నారు. జిల్లాలో మిగిలిన 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు, మిల్లర్లకు, హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు.

కొత్త సంస్కరణలు.. మరిన్ని సౌకర్యాలు:
సిమ్మపేట గ్రామంలో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రైతులకు ఉచితంగా తార్పాలిన్లు పంపిణీ చేస్తున్నామని, పట్టణాల్లో ప్రయోగాత్మకంగా రూ. 20కే కిలో గోధుమపిండి అందిస్తున్నామని తెలిపారు. స్పందనను బట్టి ఈ పథకాన్ని గ్రామాలకు విస్తరిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 34 వేల పాఠశాలలు, 4 వేల సంక్షమ హాస్టళ్లకు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నామని గుర్తుచేశారు. ఎమ్మెల్యే గొండు శంకర్ కృషితో ఈ ప్రాంత సమస్యలు




పరిష్కారమవుతున్నాయని కొనియాడారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. తుపాను ప్రభావంతో ఇబ్బందులు ఎదురైనప్పటికీ, పక్కా ప్రణాళికతో ధాన్యం సేకరణను వేగవంతం చేశామని వివరించారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గతంలోలా వాహనాల కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా, 15 రోజుల్లో ఎప్పుడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ ఎండీ సేనాపతి ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో సాయి ప్రత్యూష, జిల్లా పౌర సరఫరాల అధికారి జి. సూర్య ప్రకాశరావు, మేనేజర్ వేణుగోపాల్, శ్రీకాకుళం తహసీల్దార్ గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.



# రిలే నిరాహార దీక్ష చేపట్టిన సహకార సంగం ఉద్యోగులు

**సహకార ఉద్యోగుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి....**


**సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి**

**ఎం. రవిచంద్ర....**

పత్తికొండ
పత్తికొండ:సహకార సంఘం ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పత్తికొండ పట్టణంలోని స్థానిక కేడిసిసి బ్యాంక్ ముందు సహకార సంఘం ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షలు ఈనెల 9వ తారీకు వరకు చేపట్టడం జరుగుతుంది మొదటిరోజు దీక్షలో కూర్చున్న సహకార సంఘం ఉద్యోగులు రహంతుల్లా, గిడ్డయ్య, ఏసుప్రభుక్త, మల్లికార్జున, చాంద్బాషా, ఈ కార్యక్రమానికి మల్లికార్జున అధ్యక్షతన వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి,సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జీవో నెంబర్ 36ను వెంటనే పూర్తి అమలు చేయాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని జీతభత్యాలు డ్యూటు పద్దులు రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2019 తర్వాత సహకార సంఘం లో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులైజేషన్ చేయాలని పి ఏ సి ఎస్ ల ద్వారా కాకుండా డిసిసిబి ల ద్వారా రైతులకు డైరెక్ట్ గా రుణాలు ఇస్తున్నారని దీనివల్ల పిఏసిఎస్ నిర్వీరం అయిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కంప్యూటర్ ఆపరేటర్లను సీనియారిటీ ప్రాతిపదికన జిల్లాలో ఖాళీగా ఉన్న సీఈవో పదవులను వీరితో భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. 2019 మరియు 2024 పెండింగ్లో ఉన్న వేతన సవరణ వెంటనే అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు ఐదు లక్షలు వరకు ఆరోగ్య భీమ కల్పించాలని వారు తెలిపారు. గ్రాజువిటీ చట్టాలకు అనుసంధానంగా వారికి వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మన డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో పత్తికొండ సొసైటీ ప్రెసిడెంట్ రంగప్ప బాలన్న హాజరై మద్దతు ప్రకటించారు. సాయంత్రం 5 గంటలకు దీక్షలో కూర్చున్న వారికి సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర,నిమ్మరసం ఇచ్చి లేపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం యూనియన్ నాయకులు రహంతుల్లా,గిడ్డయ్య నాయుడు ఎర్రి స్వామి మల్లికార్జున ఏసుప్రభుక్త,అన్ని సంఘాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కూలీలకు పట్టేడన్నం పెట్టె ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదలనోట్లో మట్టి కొట్టె విధంగా బిజేపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది

య్యాలని అందుకు శాసనసభ్యులు మద్దతుగా నిలవాలని వారికి వివరించి వినతిపత్రాలను అందజేయ్యాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రా సమితి ఇచ్చిన పిలుపు మేరకు నేడు గూడూరు మండలం పొన్నకల్లు గ్రామంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరికి వినతిపత్రం అందజేశారు. సోమవారం పొన్నకల్లు గ్రామంలో మీ భూమి మీ కోసం కార్యక్రమంలో రాజముద్ర గల పట్టాదార్ పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చెయ్యడానికి ఎంఎల్ఏ దస్తగిరి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఏపీ వ్యవసాయ కార్మికసంఘం నియోజకవర్గ కార్యదర్శి, శేషుకుమార్,అధ్యక్షులు మునిస్వామి,పట్టణ కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంపై తీవ్రమైన దాడి మొదలైందని,వ్యవసాయ కూలీలకు పట్టేడన్నం పెట్టె ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదలనోట్లో మట్టి కొట్టె విధంగా బిజేపీ ప్రభుత్వం కసరత్తు



చేస్తోందని విమర్శించారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రాంజి అనే కొత్త బిల్లును తీసుకురావడం చాలా దారుణమన్నారు. కొత్త బిల్లును పార్లమెంట్, శాసనసభ లల్లో సభ్యులు వ్యతిరేకించి ఉపాధి కూలీలకు అండగా నిలవాలని వారు శాసనసభ్యులు దస్తగిరిని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం నేతలు తిమ్మప్ప, లక్ష్మన్న, గిరి,శంకరయ్య,ఘనమాల రాజు, ఊరుకుందు ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# సీమ ద్రోహి చంద్రబాబు

**- మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**

మంత్రాలయం
తెలంగాణ అసెంబ్లీ లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఏపీ సీఎం నారాచంద్రబాబు నాయుడు చరిత్ర లో సీమ ద్రోహి గా నిలిచిపోతారని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబు



పాలనలో అమరావతి తప్ప సీమ ప్రాంతానికి నిధులు, ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రాయలసీమ కు సాగునీటిని అందించే విషయం లో తెలుగు రాష్ట్రాల సీఎం లు కుమ్మక్కై తీవ్ర అన్యాయం కు పాల్పడుతున్నారన్నారు. వారి స్వలాభం కోసం రాయలసీమ ప్రజల జీవనాడిగా చెప్పుకునే కృష్ణ జలాలు రాకుండా అడ్డుకట్ట వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు చేసిన దుర్మార్గాన్ని ఖండిస్తున్నాం. ఇంతటి అన్యాయం చేసిన చంద్రబాబు ను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యే లు, మంత్రులు రాజీనామా చేయాలి. రాష్ట్రానికి, రాయలసీమ కు ద్రోహం చేస్తున్న ప్రభుత్వం లో మంత్రులు గాను, ఎమ్మెల్యేలు గాను కొనసాగడానికి ఎలాంటి నైతిక హక్కు లేదని ప్రజల ప్రయోజనాలు కాపాడలేని వీళ్లంతా చరిత్ర హీనులుగా మిగిలి పోతారని ఎమ్మెల్యే వివరించారు. జగన్ మోహన్ రెడ్డి గారికి పేరు వస్తుందని గత ప్రభుత్వం లో చంద్రబాబు గారు తెలంగాణలో ఉన్న టీడీపీ కార్యకర్తల ద్వారా కేసులు వేయించి అడ్డుకునే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు.




# ఎమ్మిగనూరుమండలం కందనాతి గ్రామంలో భగ్గుమన్న పాత కక్షలు

ఎమ్మిగనూరు జనవరి 5
పడగవిప్పిన ఫ్యాక్షన్ ఇద్దరు హత్య కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం ఈరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది హింసత్మకంగా మారి.వేటకొడివేలతో ఘర్షణ కందనాతి గ్రామంలో ఇద్దరు పరస్పరం దాడులు చేసుకున్నారు ఈ ఘటనలో . పరమేష్. వెంకటేష్. అక్కడి కక్కడే మృతిచెందగా ఒకరు పరిస్థితి విషాదంగా మారాయి ఆసుపత్రికి తరలించడం జరిగింది రంగం లోకి దిగిన పోలీసులు బృందం మరియు డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ ఒకరు పొలంలో మృతిచెందగా మరొకరు ఇంట్లో మృతి చెందగా ఒకర్ని హాస్పిటల్ కి తరలించడం జరిగింది.నిందితులనిఆరుగురుని అదుపులోకి తీసుకున్నాము గ్రామంలో ప్రతిష్ట బంధమస్తు ఏర్పాటుచేశారు మరో వ్యక్తిహాస్పిటల్ కు



తరలించారు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు మృతులు గ్రామానికి చెందిన బోయ పరమేష్. బోయ వెంకటేష్ గా గుర్తించారు హత్యకు పాల్పడిన వారిని పోలీసులు అదుట్లోకి తీసుకున్నారు ఇంకా మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది



# గుడిసె కృష్ణమ్మకు సన్మానం చేసిన అనుమేష్ దుర్గప్ప

కౌతాలం మండలం డిసెంబర్ 4:ఆదోని నూతనంగా టీడిపి జిల్లా అధ్యక్షరాలిగా ఎన్నికైన సందర్భముగా నాటి నుండి నేటి వరకు ప్రజలు ప్రతి సమస్యను తెలుపుతూ జై కృష్ణమ్మ అని తండోప తండాలుగా రాక పోకలు సాగుతూనే ఉన్నాయి మరియు. బోయ.అనుమేష్ బోయ.దుర్గయ్య రాజేష్ గుడిసె కృష్ణమ్మ ను పూల మాలలతో సత్కరించి కొన్ని సమస్యలను తెలియజేయగా గుడిసె కృష్ణమ్మ ప్రతిదీ జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రజలకు మేలుజరుగుతుంది అని తెలియజేశారు మీరు ఏ ఇబ్బంధి పడక ప్రతిదీ మాకు తెలియజేయండి మేము అన్ని విధాలుగా పని చేయుటకు మావంతు భాగముగా కృషి చేస్తాము అని తెలుపుట సంతోషకరం అని బోయ దుర్గప్ప బోయ అనుమేష చెప్పారు

# కొత్త ఉపాధి చట్టాలపై స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం పై మండల వ్యాప్తంగా గ్రామ సభలు

కోడుమూరు జనవరి 5
సి.బెళగల్ మండలం. కేంద్రంలో కొత్తగా తీసుకువచ్చిన వికాసిత్ భారత్ జి రామ్ జి పథకాలపై కూలీలకు గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృతస్థాయిలో ప్రభుత్వం అవగాహన కల్పించనంది ఇందులో భాగంగా సి.బెళగల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరిగినది ఉపాధి



కూలీలకు వంద రోజుల నుండి 125 రోజులు పెంచడం జరిగినది నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాట్లు గ్రామ సభ ద్వారా వికాసి గ్రామపంచాయతీలో ప్రణాళికలు సమయానికి కూలి చెల్లింపు ఆలస్య చెల్లింపునకు పరిహారం గ్రామ సభల ద్వారా వికాసిత్
గ్రామపంచాయతీ ప్రణాళికలు
అందులో భాగంగా బురం దొడ్డి గ్రామం సచివాలయంలో టి రామాంజనేయులు సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగినది
స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం భాగంగా గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు సమస్య పరిష్కారం పై ఈ సభలో సమగ్రంగా చర్చించినారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సచివాలయం సిబ్బంది ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# శిథిలావస్థలో ఉన్నగోర్స రోడ్డు నిర్మాణం చేపట్టండి

**- సొంత స్థలంలో నిర్మాణాలు చెబట్టిన నిరుపేదలకు తక్షణమే బిల్లులు చెల్లించండి - సిపిఐ నాయకుడు సాకా రామకృష్ణ డిమాండ్**



పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 05 : స్థానిక గోర్స రోడ్డు పిఠాపురం నుండి నేమాం పరిధివరకు 12 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా శిథిలావస్థలో ఉండడంతో ఆ రహదారి ఆనుకునియున్న గ్రామ ప్రజలకు ప్రయాణానికి ఇబ్బంది అవుతుందని, తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధముగా సొంత స్థలం కలిగి నిర్మాణ దశలో ఉన్న నిరుపేదలు ప్రభుత్వం సహాయం కోసం ఎదురుచూస్తున్నారని, తక్షణమే బిల్లు చెల్లించాలని సోమవారం పాడా కార్యాలయంలో గల ప్రజాసమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదికలో సిపిఐ నాయకులు, గ్రామాల ప్రజానికం ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ గతంలో గుంతలు పూడ్చడానికి బడ్జెట్ కేటాయించి మొక్కు బడికి గుంతలు పూడ్చరని నాలుగు నెలల కాలంలో రోడ్డు గుంతలు యధాస్థితికి చేరాయని, ప్రయాణికులు, వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొకుంటన్నారన్నారు. బడ్జెట్ కేటాయింపులు హడావుడి కనబడుతుంది గాని, రోడ్డు వేసే ఆలోచన చేయడంలేదని మండ్డిపడ్డారు. నెలరోజుల్లో రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ప్రజలను, వాహనదారులను కలుపుకుని ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పేపకాల ప్రసాద్, బత్తిన సూర్యారావు, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

## -విశ్వ హైందవ పరిషత్ సూచనలు



పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 05 : పిఠాపురం కుంతీ మాధవ స్వామి దేవస్థాన కార్యనిర్వహణాధికారిగా నూతన బాధ్యతలు స్వీకరించిన ధనలక్ష్మిని విశ్వ హైందవ పరిషత్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెకు భగవద్గీతతో పాటు వినాయకుని ఫోటో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చెయ్యాలి అని, సాక్షాత్తు శ్రీ మహా విష్ణువే కుంతి మాధవ స్వామిగా కొలువు తీరిన ఆలయం అన్నారు. కుంతీ మాధవ స్వామి కోనేరు అభివృద్ధి పిఠాపురం వాసుల అందరి కల అని, కోనేరు పై ప్రతేక దృష్టి పెట్టి అభివృద్ధి చెయ్యాలి అని, దేవాలయ అభివృద్ధికి కొన్ని సూచనలు చేయడం జరిగిందన్నారు.

# విజనరీ 2026 అవార్డు ను సొంతం చేసుకున్న డాక్టర్ పదిలం



అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 05 : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పదిలం బెన్నబాబు అనేక సేవా కార్యమాలు చేస్తూ అన్నవరం పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటుగా వివిధ సేవా కార్యక్రమాలు అందిస్తున్నందుకుగాను మరియు 2025వ సంవత్సరంలో అనేక సంస్థల నుండి అవార్డులు మరియు పురస్కారాలు అందుకున్న సందర్భంగా 2026వ సంవత్సరానికి ఉత్తరప్రదేశ్ కు చెందిన విజన్ వెల్నెస్ ఫౌండేషన్ వారు "విజనరీ 2026 అవార్డు"ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పదిలం బెన్నబాబు మాట్లాడుతూ తనకు ఈ నూతన సంవత్సరంలో విజన్ వెల్నెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "విజనరీ 2026 అవార్డు" రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

# వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంతో ఉపాధికి మరింత గ్యారంటీ.



కడియం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొత్త రూపును తీసుకువచ్చి నేటి పరిస్థితులకు అనుగుణంగా అందరికీ మేలు కలిగే విధంగా వికసిత్ భారత్ జిరామ్ జీ పథకంగా రూపుదిద్దుకుందని ఉపాధికి మరింత గ్యారంటీ రాబోతోందని కడియం మండల టిడిపి అధ్యక్షుడు, కడియం గ్రామ ఉపసర్పంచ్ వెలుగుబంటి నాని అన్నారు. మండల కేంద్రమైన కడియం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మోసగంటి సత్యవతి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 125 రోజుల వేతన ఉపాధి హామీతో పాటు నీటి భద్రత, రైతాంగానికి మేలు చేసేవిధంగా వికసిత్ భారత్ జీరామ్ జీ ఉండబోతుందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఆస్తులు ఏర్పాటు చేసే విధంగా, మౌలిక సదుపాయాల కోసం, రహదారుల అనుసంధానం కోసం, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల గదుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. గతంలో 100 రోజులు ఉన్న పనిదినాల సంఖ్య నేడు 125 రోజులకు పెరగడం, వ్యవసాయ పనులకు ఆటంకం లేకుండా 60 రోజులు వ్యవసాయ పనుల సమయంలో విరామం ఉంటుందన్నారు. మిగిలిన రోజుల్లో 125 రోజులు ఉపాధిహామీ గ్యారంటీ లభించడం పేదప్రజలకు మేలు చేసేవిధంగా ఉందని, జీవనోపాధి పెంచడం కూడా ఈ పథకంలో భాగం అన్నారు. ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ పరిసరాలు బాగుండాలంటే అందరూ పారిశుద్ధ్య కార్మికులకు సహకారం అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ని చెత్త రహిత రాష్ట్రంగా, కడియం మండలం చెత్త రహిత మండలంగా తీర్చిదిద్దడానికి పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. మన ఇల్లు ఎంత బాగున్నా, మన వీధులు, గ్రామాలు, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే మనం అనారోగ్యం పాలవడం గ్యారంటీ అన్నారు. అందుకే అందరూ పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలన్నారు. ఈ సంక్రాంతికి ప్రజలు ఎవ్వరు అసాంఘిక కార్యకలాపాలకు వెళ్లకుండా సంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకోవాలని కడియం ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు చిక్కాల ఈశ్వరరావు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ రిఫైనరీలో కీలక ముందడుగు..

# ఆత్మనిర్భర్ భారత్‌లో మరో మైలురాయి:

విశాఖపట్నంలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) రిఫైనరీలో కొత్తగా ఏర్పాటు చేసిన రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ ఫెసిలిటీ (=ఖఫ్ఫీ) విజయవంతంగా ప్రారంభమైంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ సాధించిన మరో కీలక మైలురాయి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఈ ప్రాజెక్టుపై చేసిన ట్వీట్‌కు చంద్రబాబు ఃఎక్స్ః వేదికగా స్పందించారు. ‹విశాఖ రిఫైనరీ ఆధునికీకరణ ప్రాజెక్టులో భాగంగా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే అత్యంత బరువైన మూడు రియాక్టర్లు ఇక్కడ ఉండటం విశేషంc అని ఆయన తన పోస్టులో తెలిపారు. ఈ అప్‌గ్రేడ్ వల్ల ప్రాంతీయ ఇంధన అవసరాలు తీరడంతో పాటు సామాజిక-ఆర్థిక వృద్ధికి కూడా ఊతం లభిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అంతకుముందు ఈ ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి స్పందిస్తూ.. ఇది దేశీయ ఇంజినీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమని కొనియాడారు. దాదాపు 2,200 మెట్రిక్ టన్నుల బరువున్న మూడు భారీ రియాక్టర్లను పూర్తిగా దేశీయంగానే తయారు చేసి, అసెంబుల్ చేశారని ఆయన వెల్లడించారు. 3.55 వీమీూా సామర్థ్యం గల ఈ యూనిట్, అత్యాధునిక టెక్నాలజీతో తక్కువ విలువైన ముడి చమురు అవశేషాలను 93 శాతం వరకు అధిక విలువైన ఉత్పత్తులుగా మారుస్తుందని తెలిపారు.తూర్పు తీరంలో అత్యంత పురాతనమైన విశాఖ రిఫైనరీని 1956లో కాల్టెక్స్ ఆయిల్ రిఫైనింగ్ ఇండియా 0.675 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ప్రారంభించింది. 1978 నుంచి ఇది హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ యాజమాన్యంలో నడుస్తోంది.

# ఉత్తమ యజమాన్య పద్ధతులను పాటించాలి!

## - ఆర్ఎంఎస్ రామారావు



కందుకూరు, ఒంగోలు ఎస్ ఎల్ ఎస్ పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఎస్.రామరావ్ పొగాకు బోర్డు-26 ను సోమవారం సందర్శించారు. అందులో భాగంగా కందుకూరు మండలంలోనికోవూరు,నరిశెట్టివారిపాలెం, పందలపాడు గ్రామాలను సందర్శించిఅక్కడ రైతుల సమావేశం లో పొగాకు ప్రధాన పంట క్యూరింగ్ పద్ధతుల పై అవగాహన కల్పించారు. సమగ్ర సన్య రక్షణ చర్యలు,ఉత్తమ యాజమాన్య పద్ధతులను పాటిస్తూ మంచి దిగుబడుతో పాటు నాణ్యమైన పొగాకును ఉత్పతి చేయవచ్చుఅని తేలిపారు. విచ్చలవిడి గా పురుగుమందులు వినియోగం వలన వచ్చే అనర్థాలను వివరించారు.పొగాకు పంట లో ఉత్తమ యాజమాన్య పద్ధతులనుపాటించాలని తెలిపారు. బోర్డు వారు సిఫారసు చేసిన పురుగు మందులనే ఉపయోగించాలని తెలిపారు.రసాయనిక ఎరువులు, పురుగు మందులు వినియోగంలో తగు జాగ్రత్తలను పాటించాలని ప్రధానం గా జీవామృతం ఎరువులను పచ్చిరోట్ట ఎరువులు వినియోగించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పొగాకుబోర్డువేలంనిర్వహణాధికారివి.శివకుమార్ ది గ్రేట్ పాల్గొన్నారు.



# లక్ష్మమ్మ నేత్రదానం స్ఫూర్తిదాయకం



కావలి పట్టణం, వడ్డీపాలెంకు చెందిన కేరళ ఆయుర్వేద ఆసుపత్రి నిర్వాహకులు తురకా శ్రీనివాసులు తల్లి తురకా లక్ష్మమ్మ (82) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. వెంటనే శ్రీనివాసులు రెడ్ క్రాస్ కు సమాచారమివ్వడంతో నేత్రదాన ఏర్పాట్లు చేశారు. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ నేత్రాలను సేకరించారు. సీనియర్ రెడ్ క్రాస్ సభ్యులు, బీజేపీ నాయకులు పల్లపు చిట్టిబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ, లక్ష్మమ్మ నేత్రదానం తమ ప్రాంతంలో పలువురికి స్ఫూర్తిదాయకం అవుతుందని అన్నారు. ఇది తమ వార్డులో జరిగిన రెండవ నేత్రదానమని, పలువురు నేత్రదానం పట్ల ఆసక్తి చూపుతున్నారని వివరించారు. రెడ్ క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి నేత్రదాత కుటుంబసభ్యులకు ప్రశంసాపత్రం అందజేశారు. నేత్రదానంకు సహకరించిన ఆమె మనవళ్లు చంద్రశేఖర్, దేవి వరప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# బోటు దగ్ధమైన మత్స్యకారుని కుటుంబానికి

# వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

రేపల్లె



నిజాంపట్నం మండలం నిజాంపట్నం గ్రామానికి చెందిన సున్నంపూడి గోవిందరాజు బోటు శనివారం రోజున హార్బర్ నుండి చేపల వేటకు బయలుదేరుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైపోయింది ఈ విషయం తెలిసిన రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాంఈవూరు గణేష్ గోవిందరాజులు ఇంటికి వెళ్లి వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించడమే కాకుండా పార్టీ అన్ని విధాల వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా నిజాంపట్నం మండల కన్వీనర్ యార్లగడ్డ వెంకట రాంబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# స్వచ్ఛ సర్వేక్షన్2026లో భాగంగా కావలిలో

# స్వచ్ఛ సెల్ఫీ బూత్ ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి...

**-పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన**

కావలి, ;స్వచ్ఛ సర్వేక్షన్2026 కార్యక్రమంలో భాగంగా కావలి నియోజకవర్గ ప్రజలకు పారిశు ద్ధ్యం,ప్లాస్టిక్ నిషేధం మరియు స్వచ్ఛతపై అవగాహన కల్పించే దిశగా కీలక అడుగు వేయబడింది.సోమవారం కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని 17వ వార్డు బుడంగుంట ప్రాంతంలో స్వచ్ఛ సెల్ఫీ బూత్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు స్వచ్ఛతపై చైతన్యం పొందాలని, పరిసరాలను శు భ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు..స్వచ్ఛ సర్వేక్షన్2026లో కావలి పట్టణాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు,అధికారులు కలిసి పనిచేయాలని కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కావలి పురపాలక సంఘ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్, మున్సిపల్ అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు...

# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**- ప్రహరాజపాలెం,కోదూరు గ్రామస్తుల రేషన్ కష్టాలకు ముగింపు.**

**- 10 కిలోమీటర్ల దూరం వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే బియ్యం పంపిణీ.**

**- ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు.**

పాతపట్నం

ప్రజల కష్టాలను గుర్తించి,వారికి ఇచ్చిన హామీని త్వరితగతిన నెరవేర్చడంలో పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) తన ప్రత్యేకతను చాటుకున్నారు. పాతపట్నం మండలం కోదూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రహరాజపాలెం, కోదూరు గ్రామాల ప్రజల రేషన్ సమస్యను ఆయన పరిష్కరించారు.గతంలో కోదూరు పంచాయతీ ప్రజలు రేషన్ కోసం సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న పద్మాపురం గ్రామానికి వెళ్లాల్సి ఉండేది.సరైన రవాణా ప్రజలకు లేకపోవడం,అక్కడ మొబైల్ సిగ్నల్ సమస్యల వల్ల బయోమెట్రిక్ పడక ఒకటికి రెండుసార్లు తిరగాల్సిన పరిస్థితులు నెలకొనేవి.ఈ ఇబ్బందులపై గత డిసెంబర్ నెలలో గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు.ప్రజల కష్టాలను విన్న ఎమ్మెల్యే గోవిందరావు, జనవరి నాటికి స్థానికంగానే రేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అన్న మాట ప్రకారం, అధికారులతో మాట్లాడి జనవరి నెల నుంచే ప్రహరాజపాలెం గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ జరిగింది.దీనివల్ల ప్రహరాజపాలెం మరియు కోదూరు గ్రామ ప్రజలకు ప్రయాణ భారంతో పాటు సమయం కూడా ఆదా అవుతోంది.తమ సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యే ఎంజీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లాలో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్ లు... జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్..

బాపట్ల, జిల్లా ఇన్చార్జ్.. 5.1.26.జనవరి 05 : రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు ప్రతి మండలం, రెవిన్యూ డివిజన్ లలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలోని రైతులు తమ భూమి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. రైతులు తమ సమస్యలపై సంబంధిత తహసిల్దార్, రెవెన్యూ డివిజన్, కలెక్టర్ కార్యాలయాల వద్ద పరిష్కారం పొందవచ్చన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి మీరు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలన్నింటిని పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో పొందే సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన నామమాత్రపు రుసుము కేవలం రూ.40 నుంచి రూ.100లు చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. అలాగే రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయాల్లో పొందే సేవలపై ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి కేవలం రూ.40 నుంచి రూ.100లు రుసుము చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఇదే పద్ధతిలో రెవెన్యూ క్లినిక్ ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొందే సేవలపై కలెక్టరేట్ కు వెళ్లి కేవలం రూ.40 నుంచి రూ.100లు నామ మాత్రము రుసుము చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు



## ప్రపంచంలో హిందూ ధర్మానికి మించిన ధర్మం లేదు:.. - గరికపాటి గురజాడ




రేపల్లె

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా జరుగుతున్న విగ్రహం హిందూ సమ్మేళనాల్లో భాగంగా రేపల్లె నెహ్రూ విగ్రహంసెంటర్ లో జరిగిన హిందూ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గరికిపాటి గురజాడ గారు మాట్లాడుతూ ప్రపంచంలో హిందూ ధర్మానికి మించిన ధర్మం లేదని ఈ ధర్మాన్ని అర్థం చేసుకొని ఆచరించి, ఆచరింప చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని అన్నారు. ప్రతి విషయంలో ఆచరించి ఆచరింపజేయడంలో దేశభక్తిని నెలకొల్పటంలో దేశాన్ని రక్షంచటంలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నదని అట్లాంటి హిందూ సమ్మేళనాల్లో మనందరం పాల్గొనడం మనందరి అదృష్టం అన్నారు తొలుత ఓల్డ్ టౌన్ అంకమ్మ చెట్టు వద్ద నుండి కాషాయ జెండాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరికూటి శివగోపి ,మల్లెల రామచంద్రరావు,కృష్ణమోహన్, సునీల్ ఇస్కా, కమతం విజయ కుమారి, పద్మజ,జంజనం హేమ శంకరరావు కోట లక్ష్మసత్యనారాయణ, అగస్త్య , జంగం శ్యాంప్రసాద్ పేరం కోటేశ్వరరావు శొంఠి బాబురావు, చింతల మురళికృష్ణ , పొన్నపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## దైవభక్తితో పాటు దేశభక్తి కలిగి ఉండాలి :

**- బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు :-**




రేపల్లె

సమరసత సేవా ఫౌండేషన్ కర్లపాలెం మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనుర్మాసం జనవరి 14వ తేదీ వరకు ఉదయాన్నే తెల్లవారుజామున మేలుకొలుపు నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 12వ తేదీ వివేకానంద జయంతి 12వ తేదీ నుండి 26వ తేదీ వరకు భారత మాత పూజలు జరుపుకుంటూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ నెలలో ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు మండల సమావేశాలు, 10వ తేదీ రెండవ శనివారం సత్సంగం నిర్వహించుకోవాలన్నారు. 15, 30 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ప్రతి గ్రామంలో భారతమాత ధార్మిక సమితి ఆధారంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ నందిపాటి శివ నాగమల్లేశ్వరరావు మహిళా కన్వీనర్ కట్టా సుజాత శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.

## పేద రైతుల పట్ల కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు హర్షణీయం.

**- జనతా దళ్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయి బాబా..**

రేపల్లె

గత వైసిపి ప్రభుత్వం పేద రైతుల పాలిట మరణ శాసనం గా రాసిన 22 ఏ.. ఈ నామ్ భూములు పట్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు హర్షనీయమని జనతాదళ్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తా తా సాయిబా బా ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు.. భూములు రీ సర్వే చేసి వాటికి ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు అందజేయడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు ఎంతో మేలు చేసిందని సాయిబాబా అన్నారు.. నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా పలు ఇబ్బందులకు గురిచేసిందని ఆయన ఆరోపించారు.. 18 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఇతర వర్గాల పట్ల తీసుకుంటున్న ప్రజా సంక్షమ అభివృద్ధి కార్యక్రమాలు పట్ల సాయిబాబా హర్షం ప్రకటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలిపారు..



## దివంగత పాస్టర్ ఆదాశీ కుటుంబానికి పాస్టర్ ఫెలోషిప్ తరపున ఆర్థిక సహాయం..



రేపల్లె .

రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ ఆదాము రేపల్లె మండలం మోర్ తోట గ్రామం లోగతనెల రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది..రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కట్టుపల్లి విజయరాజు కమిటీ సభ్యులు పాస్టర్ ఫ్రాన్సిస్ వరప్రసాద్ మోజెస్ ఇస్సాకు సభ్యులు కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి పెలోషిప్ ద్వారా 19500 రు ఇవ్వటం జరిగింది రేపల్లె నియోజకవర్గం లో ఏ పాస్టర్స్ అయినా ఇబ్బందుల్లో ఉన్న హాస్పిటల్లో ఉన్న మా వంతు సహాయం చేస్తామని రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కట్టుపల్లి విజయరాజు తెలియజేశారు...

## అక్రమముగా తరలిస్తున్న 25 టన్నుల రేషన్ బియ్యాన్ని పట్టుకున్న రేపల్లె పోలీసులు లారీ సీజ్..




రేపల్లె 5 1 26..రేపల్లె పోలీస్ స్టేషన్ సిఐ ఏ.. మల్లిఖార్జునరావు కి రాబడిన సమాచారము మేరకు బాపట్ల జిల్లా రేపల్లెఎన్ హెచ్ మండలం ఎన్ హెచ్216 ఎంట్రన్స్ వద్ద పట్టణ ఎస్ఐ..రాజశేఖర్ సిబ్బంది తనిఖీలు నిర్వహించు సమయంలో ఏపీ 16 టిఎఫ్ 6319 నెంబర్ గల లారీ ని ఆపి తనికి చేయగా లారీ డ్రైవర్ అయిన కాకినాడ కు చెందిన ఆకుల శివకృష్ణ మణికంఠ ఏ శివ అను అతనికి లారీ ఓనర్ అయిన కాకినాడకు చెందిన కొండమూరి చంద్రరావు అను అతను చెప్పిన ప్రకారము వేమూరు లో అమర్తలూరి కోటేశ్వరరావు వద్ద 500 బ్యాగ్ లలో25.860 టన్నుల పిడిఎస్ రైస్ ను లోడ్ చేసుకుని కాకినాడ వెళ్తూ ఉండగాసర్కిల్ ఇన్స్పెక్టర్ మధ్యలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మధ్యవర్తుల సమక్షములో లారీ సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## రాశీకి క్షమాపణలు చెప్పిన అనసూయ




హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి,జనవరి 05 : సీనియర్ హీరోయిన్ రాశికి నటి అనసూయ క్షమాపణలు చెప్పారు. మూడేళ్ల క్రితం ఓ షోలో తెలుగు సరిగ్గా రానితనంపై చేసిన స్కిట్లో తనతో డబుల్ మీనింగ్ డైలాగ్ చెప్పించారని Xలో పోస్ట్ చేశారు. ఆ వ్యాఖ్యలు రాయించి, డైరెక్ట్ చేసిన వ్యక్తిని ఆ రోజునే నిలదీయాల్సి ఉండగా తన శక్తి సరిపోలేదన్నారు. మనుషులు మారుతారని, ఆ షో విడిచి పెట్టాక తనలో మార్పును గమనించాలని కోరారు. గతంతో పోలిస్తే తాను శక్తిమంతంగా మారానన్నారు.

## వీటితోనే సంక్రాంతి సంబరం మొదలు - థియేటర్/ఓటీటీ చిత్రాలివే!



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, జనవరి 05 : సంక్రాంతికి తెలుగు వారికే కాదు, సినిమా వాళ్లకు ఇదొక పెద్ద సంబరం. అందుకే అగ్ర కథానాయకుల నుంచి యువ హీరోల వరకూ తమ సినిమాలు సంక్రాంతికి తీసుకురావాలని ఉవ్విళ్లూరుతుంటారు. ఈ ఏడాది కూడా పలు ఆసక్తికర చిత్రాలు రాబోతున్నాయి. ఈసారి పండగకు ముందుగానే కొన్ని చిత్రాలు సందడి చేయబోతున్నాయి. మరి ఈ వారం థియేటర్లో ప్రేక్షకులను అలరించే చిత్రాలివే.. ఓటీటీ వినోదం ఏంటి?

## కృపా భారతి చారిటబుల్ ట్రస్టు ద్వారా 80 కుటుంబాలకు చీరలు పంపిణీ.

**- కేబిసీటీ చెర్మెన్ రెవ: కృపారావు ద్వారా పేదలకు వస్త్రాలు బహుకరణ.**

**_ బి సి టి ద్వారా పేదలకు ఉచిత సేవలు అందిస్తున్న పాస్టర్ కృపారావు.**

వి ఆర్ పురం జనవరి 4

పోలవరం జిల్లా వి ఆర్ పురం మండలం బి సి కాలనికో ఉన్న కృపా భారతి చారిటబుల్ ట్రస్టు పౌండర్ అండ్ చెర్మెన్ రెవ: కృపారావు ద్వారా ఈ రోజు పేద ప్రజలకు 80 కుటుంభలకు ఉచితంగా చీరల పంపిణీ చేశారు.ఈ రోజు బిసి కాలనిలో ఉన్న ట్రూత్ ఇవాంజిలికల్ చర్చి ఆవరణంలో చీరాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కృపా భారతి చారిటబుల్ ట్రస్టు చెర్మెన్ కృపారావు మాట్లాడుతూ భాగవంతుడు నాకు కలగ చేసిన దంట్లో పేదలకు ఎదో విధముగా సహాయం చెయ్యాలని నా ఆశ.ఇంతకు ముందు మా కృపా భారతి చారిటబుల్ ట్రస్టు ద్వారా నిత్యావసర సరుకులు 5 గ్రామాల ప్రజలకు పంపిణీ చేసాము.5 గ్రామాల్లో క్రిస్టమస్ తో పాటు వచ్చిన వారు అందరికి భోజనాలు పెట్టాము. బి సి కాలనిలో గత కొంత కాలంగా 24 మంది పెదపిల్లలకు ఉచిత ట్యూషన్ తో పాటు ఉచిత భోజనం ఏర్పాటు చేసి నడిపిస్తున్నాము అన్ని బి టి సి చెర్మెన్ తెలియచేశారు.భౌసక్తిలో ఇంతకన్నా ఎక్కువ కార్యక్రమంలు ప్రజలకి చెయ్యాలని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కృపారావు, బి టి సి స్రైట్రరీ భారతి,ట్రూత్ ఇవాంజిలికల్ చర్చి కోఉపాస్టర్స్, కమిటీ పెద్దలు.సంఘ విశ్వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మూడు అర్జీలు.....

**-రెవిన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మ.**

**అధికారులు సమస్యలను సత్వారం పరిష్కరించాలి.. ఆర్డీవో..**

రేపల్లె

రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామలక్ష్మ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంఎన్ రామలక్ష్మ నిర్వహించడం జరిగినది సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు మొత్తం మూడు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో రామలక్ష్మ తెలిపారు... కొల్లూరు మండలం అనంతవరం గ్రామ నివాసి అయిన తాళ్లూరు కోటేశ్వరరావు అనువారు పంచాయితీ డొంక పక్కన గల ఆక్రమణలను తొలగించవలసినదిగా కోరుతూ రేపల్లె మండలం కామరాజు గడ్డ నార్త్ నివాసి అయిన నార్ల సాయన్న అనువారు తనకు కామరాజు కట్ట గ్రామం నందు 30 సెంట్లు మెట్ట భూమి కలదని సదరు భూమిని సర్వే చేసి హద్దులు చూపించవలసిందిగా కోరుతూ చెరుకుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ నివాసి అయిన గొల్లపూడి మురళీకృష్ణ వరప్రసాద్ అనువారు అరుంబాక రెవిన్యూ నందు తనకు భూమి కలదని తన భూమి 22ఖ లిస్ట్ నందు నమోదు కాబడినదని కావున తన భూమిని22ఖ లిస్టు నుంచి తొలగించవలసిందిగా కోరుతూ మొత్తం మూడు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో రామలక్ష్మ తెలిపారు వీటిని ఆయా సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించేందుకు పంపడం జరిగింది అని తెలిపారు.

## సిపిఎస్ ఉద్యోగి సర్వీస్ లో పాక్షిక ఉపసంహరణ 4 సార్లు తీసుకోవచ్చు....

**-సిపిఎస్ జిల్లా అధ్యక్షులు మురళీమోహన్..**

రేపల్లె

5.1.26.సిపిఎస్, (చందాదారుల పెన్షన్ పథకం)ఎన్పీఎస్ (జాతీయ పెన్షన్ పథకం)చందాదారులు ఇక రిటైరయ్యేలోపు అంటే 60 ఏళ్ల లోపు లేదా సూపర్యాన్యుయేషన్ లోపు నాలుగు విడతల వరకు తమ సిపిఎస్,ఎన్పీఎస్ ఖాతా నుంచి సొమ్ము వెనక్కి తీసుకోవచ్చునని ఏపీ సిపిఎస్సిఏ జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందుకోసం ఒక పాక్షిక ఉపసంహరణకు మరో పాక్షిక ఉపసంహరణకు మధ్య కనీసం నాలుగేళ్ల వ్యవధి ఉండాలని,ఇంతకు ముందు ఇది మూడేళ్లుగా ఉండేది అని మురళీమోహన్ తెలిపారు.స్వీయ ధ్రువీకరణ పత్రం జత చేయాలని అన్నారు.

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com